# రాతిదేముడు

పి. శకుంతల

అలవాటుగా బాల్కనీలోకొచ్చి నిలచింది నీలమణి. రోజూ ఆదేవేళకు అక్కడ నిలబడడం ఆమె దినచర్యలో ఒక భాగం. ఏది మరచిపోయినా అది మరచిపోదామె.

దూరంగా సైకిల్ బెల్ వినిపించింది. ఆ మోత ఆమెకు బాగా పరిచితమైనదే. రెండు నిమిషాలలో బెల్లు మ్రోగిన సైకిలు నీలమణి మేడ ముందు నుండి వెళ్ళి కనుమరుగయింది. క్రింద నుండి పైకెగ్రాకిన "మాలతీ లతను" పరిశీలనగా చూసి ఆమె నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకొంటూ తన గదిలో కొచ్చింది.

మనసుకేదో బాధనిపించింది. ఏదో మరచిపోవాలనుకున్న దానిలా నాల్గైదు పుస్తకాలు తీసి ఒక్కటీ నచ్చక తిరిగి యథాస్థానంలో వుంచేసింది. పై అలమారులో వున్న భాగవతం మీద నిలచిందామె దృష్టి. తీసి పేజీలు తిరగవేసింది. అలవాటు ననుసరించి ఇష్టమైన పుటలు తిరగవేసి ఆగిపోయాయామె వేలి వ్రేళ్ళు.

"అబ్బా!, రాధాదేవికీ ప్రసూనాలవీ ఎంత బాంధవ్యం" అనుకుంది నీలమణి. ఆమె వూహాప్రపంచంలోని మానసచోరుడు శ్రీహరిగానూ, మల్లెలూ మాలతులూ వున్న ఆబృందావనం, తనతోటగానూ, తానే రాధగానూ, భావించు కొంటుంది. మానస చోరుడు, వూహాలలోనే కాక, వాస్తవంలో కూడా చోరుడే అయాడు.

గౌరి వచ్చి కూజాలో మంచినీళ్ళు పోస్తూంటే ఇహంలోకి వచ్చింది నీలమణి. రెండు సంవత్సరాలు ఆమె ఒకే విధంగా ఆలోచిస్తున్నాకూడా విసుగు లేకుండా భరిస్తూంది.

లేచి గ్లాసునిండా నీళ్ళు తెచ్చుకొని త్రాగి భగవద్గీత తీసుకొని మునిమాపు మసకలు ప్రసరించే వరకూ చదివింది. పనిపిల్ల గౌరి వచ్చి గోపాలుని మందిరంలోని జ్యోతిలో నెయ్యివేసి వెలిగించి వెళ్ళిపోయింది. భగవద్గీత మందిరం ప్రక్కగా వుంచి అరఘడియదాకా అలా విసమ్మరాలై వుండి పోయిందామె. భోజనానికి పిలవాలని వచ్చిన గౌరి నీలమణిని చూచి పలుకరించ లేక మరలి వెళ్ళి పోయింది. మరికొంత సేపటికి పిలవాలని వచ్చిన గౌరి కూడా అలాగే వుండి పోయింది.

ప్రక్కకి తిరగ బోయిన గౌరి చేయి తగిలి టేబిల మీదున్న తాళాలు క్రింద పడి ఖంగున మ్రోగాయి. ఉలిక్కి పాటుతో వెనుతిరిగింది. దీపకాంతిలో విషాదం తొణికే ఆమె కనులలో తళుక్కుమని మెరిశాయి కన్నీటి బిందువులు.

గౌరి వెంట మౌనంగా క్రిందికి దిగిన ఆమెకు భోజనం సరిగా సహించనే లేదు. అర్ధభోజనం తోనే లేచి తనగదిలో కొచ్చి పడుకుందామె. మరొకసారి ఆమెకు మనో నేత్రంలో కనుపించి ఆమెను మైమరపించాడు శ్రీహరి.

*　　*　　*

"అమ్మడూ! ఈ కుర్రాడేదో అంటున్నాడు చూడమ్మా" అంటూ పిలిచారు రఘుపతిగారు. లోపల లేసులల్లు కొంటున్న నీలమణి కుతూహలంగా బయటికి వచ్చి చూసింది. సన్నగా బలహీనంగా ఉన్న తెల్లటి యువకుడు నేలచూపులు చూసుకొంటూ కూర్చుని వున్నాడు. అతడేదో తాతయ్యను సహాయ మడగటానికి వచ్చి వుంటాడని భావించు కొందామె. అతని అసహాయ స్థితి కెంతైనా జాలి కలిగిందామెకు.

"చూడబ్బాయ్! ఈ ఇల్లు ఆమెది. ఇంతవరకూ అద్దెకిచ్చి ఎరుగం. ఏం. అమ్మడూ? ఇతనికొక గదికావాలట ఇద్దామూ?"

నీలమణి ఆలోచించకుండా తల వూపింది. ఆమె తలవూపటంతోనే సంతోషంగా చూశాడా యువకుడు.

నేను చెప్పలేదటోయ్! మా నీలమ్మ చాలా మంచిదని? తాతగారు అన్న మాటలకు "అవు" నన్నట్లు తలూపాడు శ్రీహరి. అతని అవస్థకి ఫక్కున నవ్వబోయి తిరిగి ఆపుకొంది నీలమణి.

గౌరివెంట ఒక పెడగా వున్న తోట బంగళా లోకి వెళ్ళిచూసుకొచ్చాడు శ్రీహరి. సమస్త వసు పాయాలతోనూ వున్న ఆ చిన్న పెంకుటిల్లును చూసి అతనికి దిగులు పట్టు కొన్నది. అంత విలువైన ఇంటికి తను "అద్దె ఇవ్వగలనా?" అనుకొని వాపోయాడు. వేరు గత్యంతరం లేదు గనుక ప్రస్తుతం దానిలోనే వుండి వేరిల్లుదొరక గానే పోవచ్చని సరిపెట్టు కొన్నాడు.

తిరిగి నీలమణి దగ్గరా రఘుపతిగారి దగ్గరా సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు శ్రీహరి. మొదటిసారి అతనలా మృదువుగా చెప్పి వెళ్తుంటే గేటు దాటేవరకూ చూస్తూ వున్న నీలమణి గబగబా మేడమీద బాల్కనీలోకి వెళ్ళి కంటి మరుగయే వరకూ అతనినే చూస్తూ నిలబడింది. స్తంభాన్నానుకొని చూస్తున్న ఆమెకి అతను వెళ్ళిపోగానే స్తంభాన్నానుకొన్న మాలతీ లతను చూచిన నీలమణి మృదువుగా పువ్వులాగే నవ్వుకొంది. ఇంతవరకూ ఒక్క సారి కూడా ఏభావంతోనూ చెదరని ఆమె మనస్సు ఈనాడెందుకో తీరని భావావేశంలోకొరిగి పోతున్నట్లనిపించింది.

వెనుకనే పైకి వచ్చిన గౌరి నీలమణి భుజం మీద చేయి వేసింది. తననూ తన స్థితినీ గమనించిన గౌరిని చూడటానికి సిగ్గుపడి పోయింది ఆమె. గౌరి అందించిన పూజా సామాగ్రినందుకొని వేణు గోపాలునికి అర్చన జరిపి జ్యోతి వెలిగించింది.

తెల్లగా విశాలంగా వున్న ఆమె ఫాల భాగాన జ్యోతి వెలుగు ప్రసరించి సింధూరం లేని ఆమె నుదుట పూర్ణ సింధూరంగా మెరిసింది. ఆమెను చూచిన గౌరి ఉసూరుమని నిట్టూర్చి క్రిందికి వెళ్ళిపోయింది.

తనుపుట్టిన పది రోజులకే సూతికావాతానికి తల్లి చనిపోగా తాతయ్యా, అమ్మమ్మల పెంపకంలో పెరుగుతున్న నీలమణికి ముద్దులూ ముచ్చట్లూ పేరిట అమ్మమ్మ ప్రేరేపణతో, ఎనిమిదేళ్ళవయసుకే బాల్యవివాహం చేశాడు తాతయ్య. తండ్రి వుండినా ఒకటే, లేక పోయినా ఒకటే స్థితి. మొదటి భార్యచని పోగానే మామగారితో తెగతెంపులు చేసుకున్నాడు.

నీలమణికి పన్నెండు సంవత్సరాలు నిండకమునుపు స్కూలు నుండి ఇంటికి వస్తున్న ఆమె భర్తకి దారిలో పాము కరవగా చావు సంప్రాప్తమై వైధవ్యం ప్రాప్తించింది. మనుమరాలికి పట్టిన దుర్గతికి కుమిలిపోయిన అమ్మమ్మ మంచం పట్టిన ఆరునెలలు తిరక్కుండానే ఈ లోకాన్ని విడిచింది. చిన్నతనంలోనే అన్ని దెబ్బలకు తట్టుకొన్న ఆమె హృదయం బాధపడటం మానేసింది. భర్త తరపున వున్న ఆస్తి వారసులు కాకుల్లాగా అత్తమామలను వేధిస్తూంటే, స్వయంగా ఆమెను వెంటబెట్టుకొని రఘుపతిగారేవెళ్ళి దాయాదుల బారినుండి వారిని తప్పించి వారి జీవిత పర్యంతమూ మరొకరు ఆ ఛాయలకు రాకుండా కట్టుదిట్టం చేశారు.

పనిద్దైన నీలమణిని తమ దగ్గర కొంతకాలం తాతగారిదగ్గర కొంతకాలం ఉంచవలసినదిగా అత్తమామలు కోరితే కాదనలేక రఘుపతిగారలాగే పంపిస్తున్నారామెను. యుక్తవయస్సు ప్రాప్తించిన నీలమణికి స్వయంగా అత్తగారే నుదుటకుంకుమ పెట్ట బోయిన నాడు తనకు తానే స్వయంగా వద్దని నిరాకరించింది.

తిరిగి వివాహం చేయటం తప్పు కాదనీ, జరిపించవలసినదనీ అటు తరుపు బంధువులూ ఇటు తరుపు బంధువులూ అన్న మీదట రఘుపతిగారు కూడా ఒప్పుకొన్నారు. నీలమణిమాత్రం సుముఖురాలు కాలేదు.

తాతయ్య ఆస్తికి ఏకైక వారసురాలైన నీలమణిని వివాహ మాడటానికి బంధుకోటిలోని యువకులు ముందుకు వచ్చినా, నీలమణి అయిష్టాన్ని చూచి అడగటానికి సాహసం చేయలేక పోయారు. తాతయ్యకి కొంచెం కూడా దిగులు వలదనీ తానెప్పటికీ రఘుపతిగారి మనుమరాలిగా అందరిలోనూ గౌరవంగా జీవిస్తానని పదేపదే తాతయ్యను ఒప్పించిన మీదట మనుమరాలి గురించి ఎట్టి దిగులూ లేక నిర్మలమైన జీవనం గడుపుతున్నారాయన.

రోజూ సాయంకాలం నీలమణి చదివే భారత భాగవతాలకి రఘుపతిగారు అర్థాలు చెప్తూంటే వినటానికి గానూ వీధిలో వున్న ఆడవాళ్ళంతా వచ్చి కూర్చుంటారు. అందరికీ నీలమణి మీద

అపార గౌరవం.

ఎవరు ఏది కావాలని రఘుపతిగారి చెంతకు వచ్చినా మనుమరాలికే ఆ బాధ్యత వదిలి తన ధ్యానలో లీనమవుతారాయన. నిజమైన స్థితి గతులు విచారించిన మీదటనే వారికి సహాయం చేస్తుందామె. అపాత్రదాన మివ్వటానికామె ఎప్పుడూ ఒప్పదు.

ఆదినం తాతగారు పిలచి శ్రీహరికి ఇల్లు అద్దెకివ్వాలని వివరిస్తే ముందు ఎల్లుమండ కొచ్చినా! అతనినీ, అతని పేదరికాన్ని చూసి కరిగిపోయిందామె.

తత్ఫలితంగానే శ్రీహరి ముసలితల్లితోపాటు ప్రవేశించ గలిగాడు వారింట. రోజూ ఉదయమే పాలూ పెరుగూ కూడా రఘుపతిగారింటినుంచే అందుకొనేది శ్రీహరి తల్లి. కూరగాయలుకూడా అడక్కుండానే వారింట పచ్చి వుండేవి మొదట్లో వారి ఆకారణ ఆదరణకి భయం వేసినా ఆఫీసులో అందరికీ అదేవిధంగా సాయం చూపి మన్ననం పొందాడు శ్రీహరి తన్నెప్పుడూ. అభాగ్యురాలుగా జీవిస్తున్న నీలమణిని చూస్తే అంతులేని సానుభూతి ఏర్పడింది శ్రీహరికి. లలిత తల్లికి కూడా నీలమణిపైన అంతులేని ప్రేమ. క్రమంగా శ్రీహరికి రఘుపతిగారితో నిర్భయంగా మాట్లాడటం అలవాటయింది.

నీలమణి ప్రతి సాయంకాలమూ పూలచెట్లకి నీళ్ళు పోసి మళ్ళు చేస్తూంటుంది. శ్రీహరి ఆఫీసునుంచి వచ్చేసరికి ఆమె చేసేపని అదే. రోజూలాగా గౌరి ఆమెకు సహాయంగా లేకపోయేసరికి, తన కున్న అనువు కొలదీ చేయూతనిస్తున్న ఆమె చేతినుండి బొక్కెన తను అందుకొని చేదటం ప్రారంభించాడు. నీలమణి కూడా నూతిపక్కనుంచి దారి కట్టి వస్తున్న నీటిని మరుగ్గా అన్ని పాదులకూ పోయేటందుకు దారులు తీస్తూంది.

మనుమరాలికి సహాయం చేయాలని రాబోతున్న రఘుపతిగారు దూరంనుండే వారిద్దరినీ చూచి తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఆదినం మొదలు, నీటిపనికి గౌరి సహాయం రావడం మానుకుంది. సరిగా నీలమణి తోటలో ప్రవేశించే వరకి గౌరి తీరని పనిలో చిక్కుకు పోయేది. రెండురోజులు శ్రీహరి సహాయంతో మళ్ళకి పాదులకీ నీరుపట్టిన నీలమణి రోజూ అతను వచ్చాకనే నీళ్ళుపోసేపని ప్రారంభిస్తూంది.

శ్రీహరి ఆదినం చాలా వుత్సాహంగా నీళ్ళు చేదుతున్నాడు. అంతలో వాళ్ళమ్మగారు కాఫీ తీసుకొచ్చి నూతిగట్టు మీద వుంచి వెళ్ళారు. అతని చేతినుండి బొక్కెన అందుకొనే సమయంలో శ్రీహరి మోచేయి నీలమణి నుదుటికి టక్కున తగిలింది. భయం భయంగా ఆమె కళ్ళలోకి చూశాడు తను. రాబోతున్న నవ్వును పెదవుల మాటునే దాచినా! నీలమణి కనులుమాత్రం ఫక్కుమని నవ్వుతున్నట్లనిపించాయతనికి. అలా ఆడపిల్ల గేలిగా నవ్వుతున్నందుకు సిగ్గనిపించింది. ఈసారి బిగ్గరగా నవ్వేసింది నీలమణి.

"ఎందుకో అంత నవ్వు, నాక్కూడా చెప్తే నేనూ నవ్వుతాను!"

"ఆహా! అలాగైతే తప్పక చెప్తానులెండి. మీ అమ్మగారిక్క నన్ను చూసినప్పుడల్లా కూతురు లేనిలోపం తీరిపోతున్నదట. నేను లేకపోయినా ఆమె ముచ్చట తీరుతుందని గ్రహిస్తున్నాను."

"అంటే నేనుకూడా మీలాగా అమ్మాయినే అనుకొంటున్నారన్న మాట!"

"అని నేనంలేదుగా విచారమెందుకన్నా నాకభ్యంతరంలేదు."



నీలమణి మాటల్లోని చమత్కారానికి తనుకూడా మనసారా నవ్వేశాడు. ఆదినం మొదలు ఇద్దరూ చనువు మరి కొంచెం పెంచుకొని ఆత్మీయులయ్యారు.

మిత భాషి అయిన శ్రీహరికి నీలమణి మర్మ భాషణం కొంచెం కొంచెం అర్థమయినా గ్రహించని వాడిలా వుండి పోతున్నాడు. పున్నమి నాటి వెన్నెలలో వికాలమైనా నదే అరుణయమే గడుపుతుంది నీలమణి. శ్రావణమాసంలోని పౌర్ణమి కూడా మబ్బుల తెరలనుండి మసకగా కనిపిస్తూంటే మాలతీ లతా నిండుగా పూసిన పూలలోకి తన్మయత్వంతో చూస్తున్నది. పిట్టగోడవానుకొని వున్న ఆమెకు నూతి దగ్గరగానున్న జాజి పందిరి దగ్గరున్న మానవాకారం చూడగానే కుతూహలం కలిగి, తిరిగి చూచింది. "సందేహం లేదు, శ్రీహరే"

జాజిపూలు రోజా పూసి పట్టివే రాలిపోతాయి. మనుమరాలిని మార్చాలనీ, ఆమెను కుంకుమతోనూ పూలతోనూ చూడాలని విశ్వ ప్రయత్నం చేసి, ఇకమార్చలేమని విరమించుకున్నారు రఘుపతిగారు.

"రోజా పూసి వడిలి రాలిపోయె విధులు ఏటేటి

"మీరే ధరించవచ్చుకదా" అన్న శ్రీహరి మాటలే నీలమణి మనస్సులో కదులుతున్నాయి. ఆ దినం మొదలు పూలన్నా వాటినువాసనలన్నా సంపూర్ణ మైన ఇష్టం ఏర్పడి పోయింది.

మెల్లిగా దిగివచ్చిన నీలమణిని, గమనించని శ్రీహరి, తను కోసుకున్న పూలను దోసిటవుంచు కొని మృదువుగా వాసన చూస్తున్నాడు. ప్రక్కనే అడుగుల శబ్దం కావటంతో ఈ లోకంలోకి వచ్చాడు శ్రీహరి.

"ఏమిటి తపస్సమాధిలో వున్నారు! నిద్ర రాలేదా?"

"ఉహూ" నిద్రపోదామనుకొని ముసుగుపెట్టు కొనే సరికి గుప్పు మని జాజి పూలు నామీద బడి చేశాయి. మరి నిద్ర రాక వెంటనే ఇక్కడికొచ్చి కూర్చున్నాను. నిజంగా మీరు పెంచిన ఈతోట ఈ వెన్నెల్లో ఎంత అందంగా వున్నదీ! నేనే కవినైతేనా! అయితే ఒక చిన్న లోపం."

"ఏమిటో ఆలోపం చెపితే సరిదిద్దుకుంటాం!"

"మరేంలేదు. ఇన్నిన్ని పూలు ఇలా వృధాగా వాడిపోయేకన్నా ఏ ఆడపిల్లలకైనా ఇవ్వచ్చని నా అభిప్రాయం. అదీకాక మీరైనా వీటిని ఉపయోగ పర్చవచ్చుకదా! మీరు పూజించే దైవాలకు మాలలల్లి వేయవచ్చు. ఏమంటారు?"

"అంతేనా, మరింకేవుపయోగమూ లేదంటారా?" అని నీలమణి వేసిన ప్రశ్నకు కొంచెం ఆలోచించాడు శ్రీహరి. నల్లని మేఘాల్లా నీలమణి మనసు నిండా రకరకాల భావాలు ముసురు కొన్నాయి. వివేకం, మసక వెన్నెల లాగా కాంతి ప్రసరిస్తూంది. నీలమణిలో నిద్రాణమై వున్న స్త్రీత్వం కొంచెం కొంచెం, ముందు కొస్తూంది. నిండు జలసరసులాంటి ఆమె జీవితంలో శ్రీహరి కనిపించగానే పెద్దదైన కొండరాయి పడినట్లుయి అలలు రేగి కంపించ సాగింది.

మరొక సారి అతనిని కదపాలను కొన్న నీలమణి, విరమించుకొని, విచ్చిన జాజి పూలను పమిటలోకి కోయటంలో నిమగ్న మయింది.

"ఆమె మీద కురుస్తున్న వెన్నెల, ఆమెను

# రాతిదేవుడు

తాకగానే వింతగా మెరుస్తున్నదా! లేక, ఆమె కట్టిన తెల్లటి జాజి పూలవంటి నూలుచీర మెరుస్తున్నదా! అదీకాక ఆరెంటినీ మించిన ఆమె దేహచ్ఛాయ మిసిమి బాగుందా?" అనుకొని కలవర పడ్డాడు శ్రీహరి.

"పాపం ఇంతటి అందమూ పరదాలవెనుక మరుగైపోయి వాసన లేని పువ్వులా గతించి పోవలసినదేనా?" అనుకున్నాడు శ్రీహరి. తనికామెను చూడగానే విపరీతమైన జాలికలిగింది.

దోసెడు పూలు కోసుకున్న నీలమణి గబగబా మేడ మీదికి వెళ్ళిపోయింది. వెనుదిరిగి శ్రీహరిని చూడాలని బలమైన కోరిక కలిగినా నిగ్రహించుకొని తనగదిలోకి పోయి "గోపాలుని మందిరం" ముందు మోకరిల్లింది. పాలరాతిలో మలచ బడ్డ గోపాలుడు కదలక మెదలక చిద్విలాసంగా మురళిని పట్టుకొని వుండిపోయాడు.

అట్టే చూసిన నీలమణి తను తెచ్చిన పూలను గోపాలుని పాదాలముందు రాసిగా పోసింది. ఎందుకో నీలమణికి వేదాంతం పుట్టుకొచ్చింది. బాధ పడుతున్న మనసుకి స్వాధీనం చిక్కినట్లయింది. ఆరాత్రికి గోపాలుని మందిరం ముందు కొంగు పరచుకొని కరువుతీరా నిద్రపోయింది తను కన్న కలలనిండా రాధా మాధవుల రాసలీలలే వుండటం చేత, లేస్తూనే శుభంగా భావించింది. ఉదయమే తాతతో పాటు తనూ పూజలో పాల్గొన్నది.

రఘుపతిగారు మాత్రం ఆమెను వింతగా పరికించారాదినం. ఫలహారం తీసుకొని తల ఆర బెట్టుకొంటున్న ఆమెకు, నూతిదగ్గర స్నానం చేస్తున్న శ్రీహరి కనిపించాడు. నెమ్మదిగా మెట్లు దిగి పూల మొక్కల్లోకి ప్రవేశించింది. క్రమంగా అన్నిమొక్కలు చూసుకొంటూ మయ్యిదగ్గరున్న శ్రీహరిని చేరుకుంది.

"ఏమిటిలా వచ్చారు పూలకోసమా?"

"అహా, కాదు. పూజచేసి చాలా సేపయింది. కానీ...........! పూజలందుకున్నవాడెక్కడ కనబడలేదు. మల్లెతీగనూ మాలతి లతనూ, అడుగుదామని వచ్చాను.

"ఓ! మీకు పూల భాషకూడా వచ్చున్నమాట! బాగుంది ఇంతకీ మీ గోపాలుడు జాడ తెలుసు కొన్నట్లేనా?"

"ఓ తెలిసింది. అయితే ఒకచిక్కు, ఆమాధవుడికి పూజచేసింది నేనేనని ఎంతమాత్రం తెలియటం లేదు. పాపం ఎంత చెప్పినా ఉలుకూ పలుకూ లేకుండా గడిపేస్తాడే గాని పూజచేసిన భక్తురాలి బాధేమిటో గ్రహించడుకదా!"

"చాలా చక్కగా వుంది వర్ణన. ఇంకా గొప్పగా వుంది కల్పన! క్రమంగా సుప్రసిద్ధ కవయిత్రులయే అవకాశం వుంది. ఇంకా చెప్పండి ఆగిపోయారేం!"

"నేనిప్పుడు చెప్పింది కేవలం వర్ణనగానే వుందంటారా?"

"ఖచ్చితంగా వుంది. ఎంతో సహజంగాకూడా వుంది!" నీలమణి మనసుకి గ్రహించ శక్యం కాని ఆవేశం కలిగింది. ఇంకావిడ మరచి ఏమో చెప్పాలనీ, ఇంకా అతనికి చేరువగా వెళ్ళాలనీ బలమైన కోరిక కలిగింది.

అతని వయుపుచూసి నీలమణిలోని ఆవేశం చప్పగా చల్లారిపోయింది. అమాయకంగా నవ్వుతున్న అతనిలో నీలమణి పట్ల గౌరవభావం తొణికిసలాడుతూంది. అతని చూపులలో తన చూపులు కలవగానే చప్పున తలదించుకొంది నీలమణి.

ఆమెకు తెలియకుండానే ఆమె పాదాలు మేడమీదికి దారితీసి గోపాలుని పాలరాతి విగ్రహం ముందు నిలబెట్టాయి. చిద్విలాసంగా నవ్వుతున్న గోపాలుడికి బదులు, శ్రీహరే మందిరంలో నిలచినట్లు భ్రాంతి కలిగింది నీలమణికి... పలుకని పాలరాతి విగ్రహం లాగే నీవు కూడా "రాతి శ్రీహరివేనా?" అనుకొని కనులు మూసుకొంది. రాత్రి తను రాసిగా పోసిన పూలను చూచింది. అవి వడిలి పోయి వున్నాయి.


ఉదయంతాను నైవేద్యంగా వుంచిన వెండిపళ్లెం లోని వెన్నప్రక్కనున్న జ్యోతి వేడికి కొంచెం కొంచెమే కరుగుతూంది. వెలుగుతున్న జ్యోతిలాగే నీలమణి మనసుకూడా దహించి పోయింది. భారంగా మూసిన ఆమె సోగకనులనుండి రెండేరెండు నీటి బిందువులు జారి మందిరం ముందు పడ్డాయి.

మధ్యాహ్నం తాతయ్యతో మాట్లాడుతున్న నీలమణికి శ్రీహరి తల్లివచ్చి, శుభవార్త చెప్పిపోయింది. "అదే శ్రీహరి పెళ్ళివార్త" నీలమణిమనసు వుద్వేగ తరంగాలతో పొంగిపొర్లిపోయింది. "సంతోషంతోనా? విచారంతోనా?" అనేదిరఘుపతిగారికి కూడా బోధపడలేదు.

మారుతున్న నీలమణిలోని స్వభావాన్ని చూసి మురిసిపోయిన రఘుపతిగార్కి తీరని ఆఘాతం సంభవించింది. శ్రీహరి పెళ్ళి నెలదినాలలోనే కావటమూ, అత్తగార్కి అతనిభార్య ఒకేకూతురు కావటమూ కారణంగా అతను తల్లితోసహా తరలివారింట కాపురం పెట్టాడు.

రోజూ స్కూలుకి వెళ్ళాలంటే నీలమణిఇంటి ముందునుండే వెళ్ళాలి. ప్రతిసాయంకాలమూ బడి వదలగానే వెళ్లే అతన్ని బాల్కనీనుండేచూసి సంతృప్తి చెందేది నీలమణి.

* * *



ఉదయమేలేచి స్నానంచేసి పూజకు పుపక్రమి స్తున్న నీలమణికి "శ్రీహరికి కొడుకు కలిగాడంటూ" వార్త మోసుకొచ్చింది గౌరి మనస్ఫూర్తిగా సంతోషించింది నీలమణి పసివాడికి బట్టలూ, బాలింతకి పసుపు కుంకుమలూ ఒకపళ్ళెంలో పేర్చిపుంచింది నీలమణి ఎదురింటిశ్రీలక్ష్మి బడినుండిరాగానే, ఆపిల్లతోనే పంపించాలని ఎదురుచూస్తుంది బడివిడిచే సమయంలో బాల్కనీలో నిలబడి చూస్తున్న నీలమణికి శ్రీహరిదర్శనం కాలేదు "దేవాలయంలో వరుసగా నిలబడిన చివరి భక్తునికి వేళమించినదనే నెపంమీద పూజారితలుపుమూస్తే, ఎంతబాధ కలుతుందో" శ్రీహరి కనిపించక నీలమణి అలాగే మథన పడింది బడిపిల్లలూ, మాష్టర్లూ అందరూవెళ్ళినా శ్రీహరి జాడలేదు "అనుమానంకలిగి శ్రీలక్ష్మిని రమ్మని కబురుపంపించింది ఆపిల్లవస్తూనే, శ్రీహరి మాష్టార బడికి రాలేదని కారణం ఏకరువు పెట్టింది ఆసంగతి వింటూనే నిలువునా వణికిపోయింది నీలమణి "నేనెలాగూ అభాగ్యురాలనే! నామానసికక్షోభ అతన్ని పెన్నాడి ఆపదలపాలు చేయలేదుకదా?" అనుకున్నది ఆదుర్దాగా గౌరిని పిలిచి, శ్రీహరి ఇంటికి పంపించింది

తిరిగివచ్చిన గౌరివెంట రఘుపతిగారు కూడా వెళ్ళి భార్యశవం దగ్గర హృదయవిదారకంగా ఏడుస్తున్న శ్రీహరికి కర్తవ్యం బోధించి దహన సంస్కారం పూర్తయేదాకా వుండి తిరిగివచ్చారు ఏడ్చిఏడ్చి నీరసించిన నీలమణిని పళ్ళెంలోని పసుపుకుంకుమలు వెక్కిరించాయి

శ్రీహరి తల్లివచ్చినప్పుడల్లా ఆమెవెంట పసివాడిని తీసుకొచ్చేది వాడుచెంత ఉన్నంతకాలం మై మరచిపోతుంది నీలమణి పిల్లవాడికి సంవత్సరం నిండకముందే "తనతోనే కలిసి టీచరుగా పనిచేస్తున్నామెను పెళ్ళిచేసుకున్నాడ శ్రీహరి అతని రెండవ భార్యకి పసిపిల్లవాడిమీద ఎంతమాత్రమూ సహావం చూపగల నేర్పులేక పోయింది ఒకనాడు నీలమణి ముందే వాపోయింది శ్రీహరితల్లి ఆరాత్రి కలిగిన ఆలోచనలకి ఫలితంగా మరునాటి ఉదయం తాతగార్ని సలహాకోరింది మనుమరాలి అభిమతాన్నే సమర్థించే ఆయన వెంటనే ప్రయత్నించమన్నారు

బాల్కనీనుండి వీధిలోకి చూస్తున్న నీలమణికి దూరంగా వస్తున్న శ్రీహరి, అతనిభార్యా కనిపించారు వెంటనేతాతయ్యని పిలిచి చెప్పింది భార్యను పంపించేసి నీలమణి గదిలో కూర్చుని ఆమె కోరిక విన్నాడు

వెంటనే మారు చెప్పక ఇంటికి వెళ్ళిన శ్రీహరి మరొక పదినిముషాలకల్లా చంటిపిల్లవాడిని తీసుకొచ్చి నీలమణి చేతికి అందించాడు పురిటినొప్పు లన్నింటికీ సహించి, తదుపరి కలిగిన-బిడ్డను చూసుకొన్న కన్నతల్లిలా పొంగిపోయింది ఆమె

"నీలమణి! ఈబిడ్డను నీకు మనస్ఫూర్తిగా ఇస్తున్నాను మరెన్నడూ నేను తిరిగి అడుగను మీఅండన పెరిగే నిర్భాగ్యులెంతమందో! వారిలో వీడుకూడా ఒకడుగా పెరిగినా చాలు!"

"వూరుకోండి శ్రీహరిగారూ! వీడు ఈదినంనుండీ నాప్రేమకూ, సమస్త భాగ్యాలకూ వారసుడుగా పెరుగుతాడు భయపడకండి ఎప్పుడు చూడాలన్నా మీకు శంకవద్దు, నిర్భయంగా రండి వీడికి తల్లి ఎలాగూలేదు తండ్రిని కూడా మరచిపోయేలాగ చేయరుకదా?"

"నీలమణి అందరికీ కన్న తల్లివంటిది వాడికి కన్నతల్లి లోటేమిటి తల్లీ!" అన్నారు రఘుపతి గారు


నీలమణి శ్రీహరిని సూటిగా చూసింది నీలమణి కనుల్లో అతన్ని దూరంచేసుకోలేని భయం కదులుతూంది బిడ్డకోసమైనా తనకంట పడతాడని భావించిన ఆమెకి, నిశ్చలంగా కూర్చున్న అతన్ని చూస్తూంటే మందిరంలోని దేముడు గుర్తు వచ్చాడు నవ్వుకుంది నీలమణి ●


# కేశవర్ధిని

నిడుపైన నిగనిగలాడు కేశములకు

మా ఇతర తయార్లు

- కేశవర్ధిని రెడీ మిక్సెడ్ హేర్ ఆయిల్
- కేశవర్ధిని షాంపు (రోస్ & చందనం)
- సౌగంధిక ఫవర్ డస్ట్ & బేతింగ్ పౌడర్




ఆహ్లాదకరమైన స్నానమునకు

బెంగాల్ కెమికల్స్ గోల్డెన్

# సాండల్ వుడ్ సోప్



శ్రీగంధంయొక్క మనోహరమైన సుగంధం, స్నానానంతరం కూడా మిమ్ములను దినమంతా ఉల్లాసంగా ఉంచును



బెంగాల్ కెమికల్
కలకత్తా * బొంబే
కాన్పూరు * ఢిల్లీ